# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 347 | పేజీలు: 4 | వెల: రూ.4/- | గురువారం 24 జులై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన

**న్యూఢిల్లీ జూలై 23 (నమస్తే ఉదయం)**

ప్రతిపక్ష ఎంపీల నిరసనలు, రభస కొనసాగడంతో వరుసగా మూడో రోజు బుధవారం కూడా పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో గందరగోళం పరిస్థితులు నెలకొన్నాయి. సభా కార్యకలాపాలకు తీవ్ర అవరోధం ఏర్పడడంతో రాజ్యసభ, లోక్‌సభ గురువారానికి వాయిదా పడ్డాయి. ఆపరేషన్ సిందూర్‌పై జూలై 28 నుంచి పార్లమెంట్ ఉభయ సభలలో ప్రత్యేక చర్చ జరపడానికి ప్రభుత్వం అంగీకరించినట్లు తెలుస్తున్నది. 16 గంటల చొప్పున ఉభయ సభలకు సమయం కేటాయించింది. మందుగా సోమవారం లోక్‌సభలో, మరుసటి రోజు మంగళవారం రాజ్యసభలో చర్చ చేపట్టనున్నట్లు సమాచారం.



## ఉచిత ప్రయాణంతో ఆర్టీసికి
# రూ.6680 కోట్ల ఆదాయం

**మహాలక్ష్మితో ఆర్టీసికి లాభాల పంట**

**200 కోట్ల ఉచిత ప్రయాణాలపై డిప్యూటి సిఎం వెల్లడి**

**మహిళలకు శుభాకాంక్షలు చెప్పిన భట్టి**

**హైదరాబాద్ జూలై 23 (నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.6,680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ లోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో మహాలక్ష్మి సంబరాలు చేపట్టింది. ఉచిత బస్సు ప్రయాణాల వేడుకలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా

..మిగతా 2లో

## నక్షా లేని గ్రామాలకు
# తుది రూపు

**ఐదు గ్రామాల్లో ప్రయోగాత్మక సర్వే**

**సర్వేపై అధికారులతో పొంగులేటి సమీక్ష**



**హైదరాబాద్ జూలై 23 (నమస్తే ఉదయం)**

దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపు నిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడిరచారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివా లయంలోని తన కార్యాలయంలో

..మిగతా 2లో

## బీసీ నేత దత్తాత్రేయను
# ఉప రాష్ట్రపతి చేయాలి

**తెలంగాణ నేతలకు బీజేపీ అన్యాయం చేస్తోంది**

**ముస్లింల పేరుతో మరోసారి బీజేపీ భావోద్వేగ రాజకీయాలు**

**భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేత బండిని తొలగించారు**

**ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా విచారకరం**

**ఢిల్లీ మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి డిమాండ్**



**న్యూఢిల్లీ జూలై 23 (నమస్తే ఉదయం)**

బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే బండారు దత్తాత్రేయను ఉప రాష్ట్రపతిని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీఅయిన స్థానంలో బిసి అయిన దత్తాత్రేయకు ఛాన్స్ ఇవ్వాలని అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓబీసీలకు న్యాయం చేయాలని భాజపాని కోరుతున్నానని అన్నారు. కేంద్ర పదవుల్లో తెలంగాణకు, బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. గతంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేతను తొలగించారు. ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారు. బీసీ అయిన దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎంతో పార్లమెంటరీ అనుభవం ఉన్న నేతగా దత్తాత్రేయకు పేరుందన్నారు. ఆయన సమర్థుడైన నేత అని, తెలంగాణకు చెందిన

..మిగతా 2లో



## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

**ఇవి మనకు ప్రీ ఫైనల్ ఎలక్షన్లు**

**కెసిఆర్ కీలకం కావాలంటే లోకల్ ఫైట్ గెలవాలి**

**బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి నేతలు**

**హైదరాబాద్ జూలై 23 (నమస్తే ఉదయం)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీ సిద్ధమని కేటీఆర్ చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రీ ఫైనల్స్ లాంటివన్నారు. ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలని కూడా ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మళ్లీ కేసీఆర్ కీలకం కావాలంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు ముఖ్యమని కేటీఆర్ చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్లో కేటీఆర్ పార్టీ శ్రేణులతో భేటీ అయిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. లోకల్ బాడీ

..మిగతా 2లో

## ఆయిల్ పామ్ తోట అన్నదాతలకు సుస్థిర లాభాల బాట

**జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ శాఖ అధికారి అక్బర్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 23 ( నమస్తే ఉదయం)** అన్నదాతలకు ఆయిల్ పామ్ తోట, సుస్థిర లాభాల బాట అని గద్వాల జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి అక్బర్ అన్నారు. బుధవారం అయిజ మండల రైతు వేదికలో ఉద్యాన శాఖ ద్వార, టీ.జి.ఆయిల్ ఫెడ్ సహకారంతో అయిజ గట్టు మండలాలకు చెందిన వ్యవసాయ శాఖలోని క్షేత్ర స్థాయి వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామీణాభివృద్ధి శాఖలలోని క్షేత్ర స్థాయి అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారులు, ఇంజనీరింగ్ సాంకేతిక శాఖ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్ల తో ఆయిల్ పామ్ పంటపై అవగాహన , శిక్షణ కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎంఏ అక్బర్, టీ.జీ.ఆయిల్ ఫెడ్ జిల్లా ఇంఛార్జి జి శివ నాగిరెడ్డి, అయిజ మండల వ్యవసాయ శాఖాధికారి కే జనార్ధన్, గద్వాల డివిజనల్ ఉద్యాన అధికారి ఎం రాజశేఖర్, స్థానిక ఉద్యానాధికారి పి మహేష్, ఆయిల్ ఫెడ్ అధికారులు యుగేంధర్ (అయిజ), అశోక వర్ధన్ రెడ్డి (గట్టు), రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎంఏ అక్బర్ మాట్లాడుతూ... 2025- 26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు 3500 ఎకరాల ఆయిల్ పామ్ లక్ష్యంగా కేటాయించడం జరిగిందన్నారు.ఈ లక్ష్యాన్ని ఉద్యాన శాఖ, టీ.జీ.ఆయిల్ ఫెడ్, వ్యవసాయ , గ్రామీణాభివృద్ధి శాఖల సమన్వయంతో పూర్తి చేయాలి అనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అన్నదాతలుఆయిల్ పామ్ పంట ఒకసారి వేసుకుంటే 30 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం వస్తుందన్నారు. చీడపీడల బెడద తక్కువ, అకాల వర్షాలకు వడగండ్లకు ఈ పంటకు ఎలాంటి నష్టం జరగదన్నారు.అంతర పంటలతో అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. అదేవిధంగా ఆయిల్ పామ్ చట్టం 1993 ప్రకారం ప్రతి నెల నిర్దేశించిన ధరకు కంపెనీ కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. నాణ్యమైన మొక్కలను ప్రభుత్వపరంగా రైతులకు కేవలం 20 రూపాయలకే అందజేయడం జరుగుతుందన్నారు, డ్రిప్పు సదుపాయం ఎస్సీ ఎస్టీ రైతులకు 100% ,సన్న చిన్న గారు రైతులకు 90%, పెద్ద రైతులకు 80% సబ్సిడీపై అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పంట నిర్వహణకు 2100, అంతర పంటలకు 2100 ఇలా ఒక ఎకరానికి 4,200 రూపాయలు ప్రతి సంవత్సరం రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఇలా నాలుగు సంవత్సరాలకు 16,800 రైతులు సబ్సిడీ ద్వారా పొందవచ్చన్నారు. రైతులకు ఎలాంటి మార్కెటింగ్ ఇబ్బంది కూడ ఉండదు. అందుకోసం రైతులు పెద్ద సంఖ్యలో ఈ ఆయిల్ ఫామ్ సాగు వైపు మొగ్గు చూపాలని క్షేత్ర స్థాయి అధికార్లకు కోరడం జరిగిందన్నారు.



అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా హార్టికల్చర్ అధికారి అక్బర్

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల ఉత్సవాలు ప్రతీక

**బిఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి**



**రాజేంద్రనగర్, జూలై 23 (నమస్తే ఉదయం)** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల ఉత్సవాలు ప్రతీక అని భారత్ రాష్ట్ర సమితి రాజేంద్రనగర్ ఇన్చార్జ్ పి కార్తీక్ రెడ్డి అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మాణిక్యమా కాలనీలో జరిగిన బోనాల ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలు ఆషాడమాసంలో బోనాల ఉత్సవాలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవటం ఆనవాయితన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి, నాయకులు ఉమా రెడ్డి, పచ్చ శ్రీనివాసులు, కె రఘు ముదిరాజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# బీసీ నేత దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

బిసి నేతగా ఆయనకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఇకపోతే కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత వివరాలను వెల్లడిరచలేదు. 3.99 శాతం మంది తమకు ఏ కులం లేదని చెప్పారు. స్వతంత్ర నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారమే మేం ముందుకెళ్తున్నాం. బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నవారే సందేహాలు లేవనెత్తుతున్నారు. కులగణన సర్వే డేటా కావాలంటే ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో ప్రవేశపెడతాం అని సీఎం అన్నారు. మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు. ముస్లింల పేరుతో మరోసారి భావోద్వేగ రాజకీయాలు చేయాలని భాజపా చూస్తోంది. మూడు రైతు వ్యతిరేక చట్టాల విషయంలో ఏం జరిగిందో అందరూ చూశారు. రైతు చట్టాల రద్దు స్ఫూర్తిగా బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం కోసం పోరాడుతాం అన్నారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50శాతం నిబంధన దాటిపోయింది. దాని విషయంలో అడ్డురాని నిబంధన బీసీల విషయంలో ఎందుకు వస్తోందని సీఎం ప్రశ్నించారు. జగదీప్ ధన్కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ అంశంపై తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు.జగదీప్ ధన్కడ్ రాజీనామా బాధాకరమన్నారు. ఉపరాష్ట్రపతి పదవి



తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న వెంకయ్య నాయుడును వెనక్కి పంపించారన్నారు. ఎన్డీయే తెలంగాణలో ఉన్న బీసీలకు అన్యాయం చేసిందని.. ఎన్డీఏ దత్తాత్రేయ, బండి సంజయ్‌ల గొంతు కోసిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉపరాష్ట్రపతి పదవి దత్తాత్రేయకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవం నిలబెట్టాలన్నారు. 2029 లో పార్లమెంట్ ఎన్నికలకు ఓబీసీ ఇరిర్వేషన్లు లిట్మస్ టెస్ట్ అవుతాయి. ఓబీసీలకు న్యాయం చెయ్యడానికి బీజేపీ సర్కార్ సిద్ధంగా లేదు. ఏ బిల్లు పంపినా క్లారిఫికేషన్ అడుగుతారు.. రిజర్వేషన్ల బిల్ పై క్లారిటీ అడిగారు. వాళ్ళు అడిగిన దానికి క్లారిటీ ఇచ్చామని సీఎం తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ వ్యవహరిస్తోన్న తీరుపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో బీజేపీ ద్వంద వైఖరి అవలబిస్తోందని, అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపి పార్లమెంట్‌లో అడ్డుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లులపై బీజేపీ తెలంగాణ చీఫ్ రామచందర్ రావు వితండవాదం చేస్తున్నారని విమర్శిస్తున్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మీరు ఇచ్చిన హామీని మీరే అమలు చేసుకోవాలని ఆయన అంటున్నారు. కానీ కాంగ్రెస్ కు ఓ రాజ్యాంగం, బీజేపీకి ఓ రాజ్యాంగం ఉండదని చురకలంటించారు. బీజేపీ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లిం కోటా తొలగిస్తే బీసీ బిల్లులకు మద్దతిస్తామని కేంద్రమంత్రులు అంటున్నారు. మరీ మహారాష్ట్ర, ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఎప్పటి నుంచో బీసీ రిజర్వేషన్లలోనే ముస్లింలకు కోటా ఉందన్నారు. దమ్ముంటే అక్కడ తొలగించి, తర్వాత తెలంగాణ గురించి మాట్లాడాలని సవాల్ విసిరారు. బీజేపీ వైఖరి ముస్లిం కోటాను అడ్డుకునే కుట్రగానే మేం భావిస్తున్నామన్నారు. బీసీ బిల్లులకు ఆమోదం తెలపకుండా సాకులు వెతుకుతున్నారని ముస్లిం కోటాను అడ్డంపెట్టి బీజేపీ నేతలను బీసీ బిల్లులను అడ్డుకుంటున్నారని విమర్శించారు. కేంద్రం బీసీ బిల్లులు ఆమోదించేలా విపక్షాన్నింటినీ ఏకం చేస్తామన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి

కేటిదొడ్డి, జూలై 23(నమస్తే ఉదయం) రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కేటిదొడ్డి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు జి. శ్రీపాదరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం సన్నాహక కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా 11 ఏళ్ల మోదీ ప్రభుత్వం దిశగా పార్టీ యొక్క సంకల్పాన్ని మరియు తదుపరి లక్ష్యాలను చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఎలాంటి వ్యూహాలను అమలు చేయాలో చర్చించడమే ప్రధాన ఎజెండాగా కార్యశాల నిర్వహించామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సీట్లను కైవసం చేసుకునే విధంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అనిమిరెడ్డి , సూర్యకాంతరెడ్డి, ఓబీసీ శాఖ చింతలకుంట రాముడు, మంగ్లీ వీరేష్, ఎక్స్ ఎంపీటీసీ లు శంకర్ నాయక్, రంగప్ప వచనాయక్, వీరేశ్, పూజారి మహదేవ్, గంగనపల్లి జయన్న, కొండన్న, ఎర్సన్ దొడ్డి మల్లయ్య, ఇరికిచేడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ప్రయాణంతో ఆర్టీసికి రూ.6680 కోట్ల ఆదాయం

మొదటి పేజీ తరువాయి...

ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరయ్యారు. ఆర్టీసీ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. మునిగిపోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని ఆరోజు అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చింది. మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ. 200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలను 6,680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. భవిష్యత్తులో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఆర్టీసీ ఎదిగింది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఆర్టీసీపై రవాణా శాఖ మంత్రి కొత్త విధానాలు ప్రవేశపెట్టారు. ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 62 శాతం ఉంటే, ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. మహాలక్ష్మికి ముందు 45 లక్షల మంది ప్రయాణం చేస్తే.. ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం పెరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన చేశారు. కాలుష్య రహిత నగరంగా మార్చడానికి నగరంలో ఉన్న 2,800 బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ కసరత్తు చేస్తోంది. ఇప్పుడు ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఇప్పటికే మూడు వేల ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ ఇచ్చారు. ఇప్పటికే 11 శాతం ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయి, దానిని పెంచుకుంటూ పోతున్నారు. మహాలక్ష్మి పథకం విరివిగా ఉపయోగించి 200 కోట్ల ప్రయాణాలు పూర్తి చేసుకొని మీరు అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకున్నారు. నగరాల్లో పనికి ఉపయోగించుకున్నారు, అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళారు. మీరు 6,680 కోట్ల రూపాయలు అదా చేసుకున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. ఆర్టీసీలో కేవలం ప్రయాణమే కాదు. ఆర్టీసీ బస్సులకు యాజమానులను చేశాం. వడ్డీలేని రుణాలు ద్వారా బస్సులు కొనుగోలు చేయించారు. 150 మహిళా సంఘాల ఆర్టీసీ బస్సు యజమానులకు కోటి రూపాయల చెక్కులు ఇటీవలే అందించాం. ఇప్పటికే 25 వేల కోట్ల వడ్డీలేని రుణాలు మహిళలకు అందించాం. ఈ 5 ఏళ్లలో లక్ష కోట్లు మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తాము. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్ల రూపాయలతో రోడ్ల మరమత్తులు , అభివృద్ధి చేయడానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నారు. దీని ద్వారా రవాణా మరింత అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

మొదటి పేజీ తరువాయి...

ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దన్న కేటీఆర్ పోటీచేసే అభ్యర్థులపై స్థానిక బీఆర్ఎస్ నేతలు ఏకాభిప్రాయానికి రావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని, కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న అధికారులంతా అప్పుడు సెట్ రైట్ అవుతారని కెటిఆర్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రీ ఫైనల్ లాంటివని, కేటీఆర్ టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించుకోవాలని పార్టీ క్యాడర్‌కు సూచించారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ వారిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి ఎగిరితన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టు- అయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇవాళ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. మీసేవ కార్యాలయాల్లో ఇచ్చే రేషన్ కార్డులను జారీచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభల్లో గప్పాలు కొట్టుకుంటున్నాడని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా గెలువండి. మిమ్మల్ని ఏ అధికారి వేధించదు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న అంతులేని వ్యతిరేకతను అందిపుచ్చుకోవాలి. అభ్యర్థితో సంబంధం లేకుండా కారు గుర్తుకు ఓటు-వేసే లాగా ప్రజలను చైతన్యపరిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ నియోజకవర్గం లోని అన్ని మండలాలు, జిల్లా పరిషత్ స్థానం బీఆర్ఎస్‌దే అవుతుంది. సమైక్య పాలనలో తెర్లు అయిన తెలంగాణను బాగు చేయాలన్న లక్ష్యంతో పదేండ్లు అధికారంలో ఉండి దీక్షగా పనిచేశాం. కేసీఆర్ నాయకత్వంలో ఓ తపస్సులాగా తెలంగాణలోని సబ్బండ వర్ణాల సంక్షేమం కోసం పాటు-పడ్డాం. ఆనాడు ప్రజల కోసం పనిచేస్తూ పార్టీ నాయకులను పట్టించుకోకపోవడం వాస్తవం. రేపు అధికారంలోకి వచ్చాక గతంలో చేసిన తప్పును పునరావృతం చేయం. అటు- ప్రభుత్వాన్ని, ఇటు- పార్టీని సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యకర్తలు, నాయకులను కళ్లలో పెట్టు-కుని చూసుకుంటాం' అన్నారు.

## నక్షా లేని గ్రామాలకు తుది రూపు

మొదటి పేజీ తరువాయి...

రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్‌సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి , ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్ /ఏరియల్, ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్ధతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.



## ఎస్సీ వసతి గృహాన్ని తనిఖీ చేసిన తాహసిల్దార్

కొత్తకోట, జూలై 23(నమస్తే ఉదయం) ఎస్సీ బాలుర వసతిగృహాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశాల మేరకు తహసీల్దార్ జేకె మోహన్ బుధవారం తనిఖీ చేశారు, విద్యార్థులతో మాట్లాడి బాగోగులు తెలుసుకున్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట మనుషులు శుభ్రంగా చేతులు కడుక్కొని వంటను చేయాలని ఆయన సూచించారు, ప్రభుత్వం అన్ని సదుపాయాలను ఉపయోగించుకొని బాగా చదివి మంచి స్థాయికి ఎదగాలని విద్యార్థులను ఆయన కోరారు,వంట గదిలోకి వెళ్లి ఆహారాన్ని పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని వండించాలని వంట మనిషికి సూచించారు.ఎక్స్పైర్ అయిన తేదీ సరుకులు నాణ్యత, కిచెన్,బాత్ రూమ్స్ , పబ్లిక్ టాయిలెట్స్,పరిశీలించారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజేశ్వరి, హాస్టల్ వార్డెన్ బెనర్జీ, తదితరులు పాల్గొన్నారు.



క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలు పరిశీలిస్తున్న మెట్రో జోన్ సి ఈ సాయిబాబ, ఎస్ ఈ గోపయ్య

## విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు

### టీజీఎస్పీడీసీఎల్ మెట్రో జోన్ చీఫ్ ఇంజనీర్ సాయిబాబ

సికింద్రాబాద్, జూలై 23() విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని టి జి ఎస్ పి డి సి ఎల్ మెట్రో జోన్ చీఫ్ ఇంజనీర్ సాయిబాబా తెలిపారు. బుధవారం సికింద్రాబాద్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఇ గోపయ్య తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో వివిధ ప్రాంతాలలో పర్యటించి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అధికారులను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ సాయిబాబా మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ అందించాలని కృతనిశ్చయంతో పని చేస్తుందని అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. విద్యుత్ సరఫరా లో అంతరాయం జరగకుండా ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ పర్యటనలో సీతాఫల్ మానిటర్. పార్శిగుట్ట సెక్షన్‌లోని సంజీవ పురం డిస్ట్రిబ్యూషన్‌లో... పార్శిగుట్ట సెక్షన్‌లోని 33/11 కెవి సబ్‌స్టేషన్, 11 కెవి జమిస్థాన్‌పూర్ ఫీడర్ ఫీడింగ్ సంజీవ పురం డిస్ట్రిబ్యూషన్‌ను తనిఖీ చేసిన చీఫ్ ఇంజనీర్ సాయిబాబ తనిఖీ చేశారు.సికింద్రాబాద్ డివిజన్ డి ఈ బ్రహ్మానందం, ప్యారడైజ్ డివిజన్ డి ఈ వెంకటాచారి, డిఇ (టెక్నికల్) జయ రాములు, డిఈ(కన్‌స్ట్రక్షన్ రమణ రావు, అధికారులు మహేష్ కుమార్, విల్మా రోవినా, రాజు, శ్రీకాంత్ , సుధాకర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమలం వికసించాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్




శంషాబాద్, జూలై 23 ( నమస్తే ఉదయం) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులే గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజగోపాల్ గౌడ్ సూచించారు. బుధవారం శంషాబాద్ మండల్ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల మండల అధ్యక్షుడు మల్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాజుభూపాల్ పాల్ గౌడ్ మాట్లాడుతూ... కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన దేశ ప్రగతి, పేద ప్రజల సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపే విధంగా నియోజకవర్గంలో బిజెపికి మంచి నాయకత్వం ఉందని ప్రజలు స్థానిక సంస్థల్లో గెలిపించటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్, ఎన్నికల ఇన్చార్జ్ అందేల శ్రీరామ్ యాదవ్, మండల ముఖ్య నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేజీబీవీ జేసీలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ



గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 23(నమస్తే ఉదయం) కేటిదొడ్డి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరానికి గాను స్పాట్ అడ్మిషన్లకై దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రత్యేక అధికారి పద్మావతీ తెలిపారు. కళాశాలలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఇంటర్ బైపీసీలలో 5 సీట్లు, ఫార్మాటెక్నాలజీ కోర్సులలో 20 సీట్ల చొప్పున ఖాళీగా ఉన్నట్లు వెల్లడించారు. అర్హత కలిగిన విద్యార్థినులు ఈ నెల 24వ తేదీ వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని పదో తరగతి పాసైన విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.



## మద్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ

కేటిదొడ్డి, జూలై 23 (నమస్తే ఉదయం)విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కేటిదొడ్డి ఎంఈఓ వెంకటేశ్వర రావు అన్నారు. మండలంలోని సోంపురం, యార్సందొడ్డి, సుల్తాన్ పురం ప్రభుత్వ పాఠశాలలు బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయా తరగతుల విద్యార్థుల వద్దకు వెళ్లి పాఠ్యాంశాలను చదివించారు. ఎప్పటి పాఠ్యాంశాలను అప్పుడే చదివితే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చు అని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం మద్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులు తినే భోజనం వండే సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. అదేవిధంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు తెలిపారు. భోజనం నాణ్యత విషయంలో ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన ఉపేక్షించే పరిస్థితి లేదని హెచ్చరించారు. అయన వెంటా హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## జూరాల ప్రాజెక్ట్‌ను సందర్శించిన జోగులాంబ జోన్ డి.ఐ.జి ఎల్.ఎస్.చౌహాన్



గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 23(నమస్తే ఉదయం) వర్షాల దృష్ట్యా ఎలాంటి విపత్తు ఎదురైనా ప్రజలు ప్రమాదలకు గురి కాకుండా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని జోగులాంబ జోన్ డి. ఐ. జి ఎల్. ఎస్. చౌహాన్ అన్నారు. బుధవారం డి. ఐ. జి జోగులాంబ గద్వాల్ ఎస్పీ టి. శ్రీనివాస రావు, వనపర్తి ఎస్పీ శ్రీ రావుల గిరిదర్ తో కలిసి జూరాల ప్రాజెక్టు ను సందర్శించి కృష్ణ నదికి కర్ణాటక రాష్ట్రం నుండి వస్తున్న వరద ప్రవాహం ను పరిశీలించారు. ఈ సందర్భంగా డి. ఐ. జి మాట్లాడుతూ... కృష్ణ నదికి వచ్చే వరదల వల్లగాని, వర్షాల వల్లగాని ప్రజలకు ఎలాంటి విపత్తు ఎదురైనా తక్షణమే పోలీస్ శాఖ స్పందించి తగు చర్యలు చేపట్టెందుకు సిద్ధంగా ఉందని, కర్ణాటక రాష్ట్రం నుండి వరద ప్రవాహం తీవ్రంగా ఉన్నప్పుడు వనపర్తి జిల్లాలో 6 గ్రామాలు, జోగులాంబ గద్వాల్ జిల్లాలో 6 గ్రామాలు ఎక్కువగా ప్రభావం అయ్యే ప్రమాదం ఉందని ఆయా గ్రామాలలో అధికారులు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా పోలీస్ అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. వరదలు,వర్షాలు ఎక్కువగా ఉన్నప్పుడు పోలీస్ శాఖ వారు ఇతర శాఖల అధికారులతో సమన్వయము చేసుకుంటూ ప్రజలు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ఉండేలా చేపట్టాల్సిన చర్యలపై జిల్లా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసినట్లు డి. ఐ. జి తెలిపారు. జూరాల ప్రాజెక్టు సందర్శన అనంతరం డి. ఐ. జి జిల్లా పోలీస్ కార్యాలయన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ డి. ఎస్పీ వై. మొగిలయ్య, వనపర్తి డి. ఎస్పీ జె. వెంకటేశ్వర్లు, గద్వాల్, అలంపూర్ సి ఐ లు టంగుటూరి శ్రీను, రవి బాబు, వనపర్తి సి ఐ రామ్ బాబు, దరూర్, ఆత్మకూర్ ఎస్సై లు పాల్గొన్నారు.

# పరిస్థితులకు అనుగుణంగా మీడియా ప్రతినిధులు మారాలి

## మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

### మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు ప్రెస్ అకాడమీ శిక్షణ

### మీడియాలో మారుతున్న పరిస్థితులను అలవర్చుకోవాలి



ప్రెస్ అకాడమీ నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి



శిక్షణ తరగతులలో పాల్గొన్న జర్నలిస్టులు

హైదరాబాద్,జులై23(నమస్తే ఉదయం) జర్నలిజంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో రంగారెడ్డి జిల్లా ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు నిర్వహిస్తున్న రెండు రోజులపాటు శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో సాంకేతికతతో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుంది తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమి అన్ని చర్యలను చెప్పటి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు.శిక్షణ కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్న వారికి శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు.మీడియాలో కొనసాగుతున్న వ్యక్తులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమను తాము మార్చుకోవాలని,అప్పుడే వారు విజయవంతం అవుతారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ సంపాదకులు కే.శ్రీనివాస్ మాట్లాడుతూ...తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం,భవిష్యత్తు - మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు.సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ న్నాయని తెలిపారు.సాంకేతికతతో మీడియా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయని చెప్పారు.ఆ మార్పులకు అనుగుణంగా మారకపోతే వెనకబడిపోయే ప్రమాదముంటుందని అన్నారు. తొందరలో ఇంకా అడ్వాన్స్డ్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.సీనియర్ జర్నలిస్ట్ ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఫేక్ న్యూస్,సైబర్ క్రైమ్,సోషల్ మీడియా,ఫ్యాక్టు చెక్,మొదలగునవి టెక్నికల్ గా ఏలా ఉపయోగించాలో జర్నలిస్టులకు సవివరంగా తెలియజేశారు.సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ...నేర వార్తల సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు,చట్టాలపై అవగాహన ఉండాలని,వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు.అలాగే నేర వార్తలలో చేయాల్సినవి చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం-2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వర రావు,ఐజేయూ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి,నాయకులు మాజీద్,టీయూడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా,కార్యదర్శి మేకల సత్యనారాయణ,రంగారెడ్డి జిల్లా డిపిఆర్ఓ పి.సి.వెంకటేశం,మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి,రాజేంద్రనగర్ సర్కిల్ టియుడబ్ల్యూజే అధ్యక్షుడు మేకల దామోదర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, మేకల దామోదర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యను సన్మానిస్తున్న ప్రేమావతిపేట బస్తీ ప్రజలు

## అన్నదానానికి హాజరు కావాలి

బుద్వేల్, జూలై 23(నమస్తే ఉదయం): ఈ నెల 24న రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆవరణలో గల శ్రీ బంగారు పోచమ్మ దేవాలయంలో జరిగే అన్నదాన కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతు ఆలయ కమిటీ ప్రతినిధులు, ప్రేమావతిపేట్ బస్తీ ప్రజలు బుధవారం వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ ను కలసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ రాజ్ కుమార్ . ఎడ్లకాడి సూర్యం, చం ద్రశేఖర్, కవ్వగూడెం జనార్ధన్ తదితరులు ఉన్నారు.






విద్యా సంస్థల బంద్‌లో పాల్గొన్న ఎస్ ఎఫ్ ఐ నాయకులు

## విద్యాసంస్థలలో ఉన్న సమస్యల పరిష్కారానికి నిర్వహించిన బంద్ విజయవంతం

బుద్వేల్, జూలై 23(నమస్తే ఉదయం):విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతు బుధవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ కార్యక్రమం రాజేంద్రనగర్ సర్కిల్ లో విజయవం తం అయ్యిందని ఎస్ఎఫ్ ఐ రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు జే తనిష్క్, కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి సంజయ్ లు తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌళిక సదుపాయాలు కల్పిం చాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు, ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తు ఈ బంద్ కొనసాగిందన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులతో పాటు ఎంఈఓ, డీఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కార్పోరేట్ విద్యాసం స్థలలో కొనసాగుతున్న ఫీజుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు సామంత్, సోను, బన్నీ, రేవంత్, వంశీ, దీక్షిత్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ రిజర్వాయర్ ద్వారా రైతుల పంట పొలాలకు నీళ్లు విడుదల చేసిన ఎమ్మెల్యేలు శ్రీహరి, నాగరాజు



వరంగల్ జూలై 23 (నమస్తే ఉదయం బ్యూరో): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ రిజర్వాయర్ ద్వారా సౌత్ కెనాల్ నుంచి పంట పొలాలకు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు కొబ్బరి కాయ కొట్టి నీళ్లనువిడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ధర్మసాగర్ రిజర్వాయర్ ద్వారా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హసన్పర్తి, ఐనవోలు వర్ధన్నపేట మండలాల పరిధిలోని రైతుల పంట పొలాలకు నీళ్లు అందించడం కోసం బుధవారం సౌత్ కెనాల్ గేట్లను ఎత్తి కాల్వల ద్వారా నీరు విడుదల చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు ఏకకాలంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రైతులకు రైతు భరోసా, ప్రమాద బీమా, కౌలు రైతులకు 12 వేల రూపాయలు అందిస్తున్న ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమన్నారు. కొందరు నాయకులు రెండు నుంచి మూడు రోజుల్లో నీళ్లు వస్తున్నాయని తెలుసుకొని రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం నీళ్లు రాకుంటే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తానని రైతులని మభ్యపెడుతూ పిచ్చిపిచ్చి కోతలు కూశారన్నారు. రైతులెవ్వరు అధైర్య పడొద్దు అని అన్నారు. ఆన్ అండ్ ఆఫ్' పద్ధతిలో రైతులకు నీళ్లు వస్తాయని వర్షాలు సమృద్ధిగా పడితే నిరంతరం నీళ్లు వస్తూనే ఉంటాయని రైతులకు విజ్ఞప్తి చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి ఎవరు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



శివరాంపల్లి ఊర చెరువు ను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ జైన్

## చెరువులు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు: హైడ్రా కమిషనర్ రంగనాథ్

### శివరాంపల్లి ఊర చెరువు ఆక్రమణపై సందర్శించిన హైడ్రాక్ కమిషనర్ రంగనాథ్

రాజేంద్రనగర్, జూలై 23(నమస్తే ఉదయం) చెరువుల లో నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని హైడ్రాక్ కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్ చౌరస్తా శివరాంపల్లి ఊర చెరువు వద్ద హైడ్రా కమిషనర్ రంగనాథ్, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా హైడ్రాక్ కమిషనర్ శివరాంపల్లి ఊర చెరువు లో గల ఎఫ్ టి ఎల్ లో నిర్మించిన నిర్మాణాలను ఆరా తీశారు. ఎంఐఎం నాయకులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు చెరువుల ఆక్రమణ పై వివరించారు. ఎఫ్ టి ఎల్ పరిధిలో నిర్మించడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయని ప్రజలు అలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని సూచించారు.

## విజ్ఞాన పీఠానికి రూ. 25 వేల వితరణ



గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 23(నమస్తే ఉదయం) ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు పట్టణంలో జిపిఆర్ నగర్ లో ఏర్పాటుచేసిన విజ్ఞాన పీఠం అరక్షిత శిశు మందిరానికి రూ 25 వేల విరాళాన్ని దాతలు రేణుకాదేవి,రాంభూపాల్ రెడ్డి అందజేశారు. గత సంవత్సరం కూడా 30 వేల రూపాయలను అందించినట్టు వారు తెలిపారు. వీరు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన వీరి కుమార్తె లావణ్య రెడ్డి యుఎస్ లో ఉంటుంది. ఆమె జన్మదిన సందర్భంగా బుధవారం ఈ మేరకు శిశు మందిరానికి అందజేయడం జరిగిందనీ,బుధవారము విజ్ఞాన పీఠంలో అన్నదానం కూడా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. విజ్ఞాన పీఠంను నడపడానికి గాను దాతల నుండి విరాళాల సేకరించి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లావణ్య తండ్రి రాంభూపాల్ రెడ్డి,తల్లి రేణుకా దేవి,అన్న అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్ పంపిణి




గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 23 (నమస్తే ఉ దయం)హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం గద్వాల మండలం కొండపల్లి,శెట్టి ఆత్మూర్ ప్రభుత్వ పాఠశాలలో ,గోనుపాడు కేజీబీవీలో 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ హాజరై విద్యార్థినిలకు పంపిణి చేశారు. విద్యార్థులు ఈ మెటీరియల్ ను సద్వినియోగపరచుకొని మంచి మార్కులు తెచ్చుకుని పాఠశాలలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ రత్నసింహారెడ్డి, ఆయా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 23 (నమస్తే ఉదయం)గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో 2025 %-% 2026వ విద్యా సంవత్సరానికి వివిధ సబ్జెక్టులలో విద్యాబోధనకు అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.మీనాక్షీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో తెలుగు-1, కామర్స్ - 2, కంప్యూటర్ సైన్స్-1, చరిత్ర-1. పొలిటికల్ సైన్స్-1. జువాలజి - 1. పోస్టులు ఖాళీలకు ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 25 సాయంత్రం 5 గంటలలోపు కళాశాలలో తమ అర్హత ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్తులు సంబంధిత సబ్జెక్టులలో పీజీలో 55% మార్కులు కలిగివుండాలని, ఎస్ సి, ఎస్ టి అభ్యర్థులు కనీసం 50% మార్కులు కలిగి వుండాలని నెట్, సెట్, పీహెచ్ డి అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అలాగే డిగ్రీ కళాశాల స్థాయిలో బోధన అనుభవం పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు. ధరకాస్తులు ధరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 28న ఉదయం 10 గంటల ప్రియదర్శిని డిగ్రీ కళాశాల, ఎంఏఎల్ డి కళాశాలలో ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు.





ఆరాంఘర్ పరిసరాలలో పర్యటించి నీరు నిలవడానికి గల కారణాలు తెలుసుకుంటున్న హైడ్రా కమిషనర్ ఏ వీ రంగనాథ్

## నాలాల ఆక్రమణలు, చెరువు బఫర్ జోన్లలో ఉన్న ఆక్రమణలను తొలగిస్తాం

### హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

బుద్వేల్, జూలై23 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో సోమవారం కురిసిన భారీ వర్షానికి రోడ్లపై నీరు నిలచిన ప్రాంతాలను బుధవారం హైడ్రా కమిషనర్ ఏవీ రం గానాథ్ పరిశీలించారు. రోడ్లపై నీరు నిలవడానికి గల కారణాలను ఆయన అధికారులు, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఆరాంఘర్ అండర్ పాస్, దారుల్ ఉలూమ్, రాందేవ్ బాబా మందిరం రోడ్డు, శివరాంపల్లి ఊర చెరువు ప్రాంతాలను హైడ్రా కమిషనర్ స్వయంగా పరిశీలించారు. శివరాంపల్లి దారుల్ ఉల్ ఉలూమ్ వద్ద నాలా ను ఆక్రమించిన వ్యక్తులు ఆ స్థలాన్ని పార్కింగ్ కోసం వాడుతున్నారని తెలుసుకున్నారు. శివరాంపల్లి ఊర చెరువు బఫర్ జోన్, ఎఫ్ టీ ఎల్ లో కబ్జాలు జరిగినట్లు గమనించారు. వాటిపై సమగ్ర దర్యాప్తు చేసి నాలాల ఆక్రమణ, చెరువు బఫర్ జోన్, ఎస్టీఎల్ ఆక్రమణలు జరిగినట్లు తెలిస్తే వాటిని తొలగించి వర్షం నీరు సజవుగా వెళ్లేటట్లు చూస్తామని ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగానాథ్ తెలి పారు. చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### రెండు రోజుల్లో ఆక్రమణలను తొలగిస్తాం : హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ :

ఆరాంఘర్, రాందేవ్ బాబా మందిరం, ఊర చెరువు ప్రాంతాలలో వరద నీరు రోడ్లపై నిలవడానికి కారణమౌతున్న నాలా కబ్జాలను, చెరువు బఫర్ జోన్ లలో నిర్మించిన నిర్మాణాలను, పోసిన మట్టిని రెండు రోజులలో తొలగిస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగానాథ్ మీడియాకు వెల్లడించారు. హైడ్రా కమిషనర్ వెంట రాజేంద్రనగర్ ఈఈ నరేందర్ గౌడ్, మజ్లిస్ నాయకులు హబీబ్ జైన్ ఆరీఫ్, ట్రాపిక్ పోలీసులు ఉన్నారు.





జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో సమావేశమైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండ జాగ్రత్తలు తీసుకోవాలి: ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్

బుద్వేల్, జూలై23 (నమస్తే ఉదయం): వర్షా కాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులను కోరారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో డ్రైనేజీ సమస్యలు, రోడ్ల పై నీరు నిలవడం, దోమల బెడద, రోడ్డు గుంతల మయంగా తయారు కావడం లాంటి సమస్యలు తలెత్తుతుంటాయని, వాటిని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ డ్రైనేజీ లీకేజీ ఏర్పడినా, ఓవర్ ఫ్లో అవుతున్న వెంటనే జలమండలి అధికారులు అక్కడికి వెళ్లి బాగు చేయాలన్నారు. జీహెచ్ఎంసీ, జలమండలి లో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే చేపట్టాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండ చూడాలన్నారు. వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యానికి, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ప్రజల క్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అధికారులు కూడా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఎవరు నిర్లక్ష్యం చేసినా సహించేది లేదన్నారు. వర్షానికి నీరు నిల్వ ఉంటున్న ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముందుగానే డీఆర్ఎఫ్ సిబ్బంది తో నాలాలను శుభ్రం చేయించాలని, డ్రైనేజీ మ్యాన్ హోల్స్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవి కుమార్, జలమండలి జనరల్ మేనేజర్ సాయి లక్ష్మీ, రాజేంద్రనగర్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం ఈఈ నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కుమారునితో స్వప్న



ఇద్దరు కుమారులు

## ఇద్దరు పిల్లలతో కలసి తల్లి అదృశ్యం

బుద్వేల్, జూలై 23 (నమస్తే ఉదయం) : ఓ వివాహిత మహిళ ఇద్దరు పిల్లలను తీసుకుని ఇంటి నుంచి వెళ్లిపోయింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... మైలార్దేవుపల్లి వినాయకనగర్ కాలనీలో రెడ్జోళ్ల యాదిరెడ్డి, స్వప్న లు నివాసం ఉ ంటారు. వారికి ఇద్దరు సంతానం దినేశరెడ్డి(7), మేఘనాథ్ రెడ్డి(3) లు ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో స్వప్న (30) తన ఇద్దరు పిల్లలతో కలసి ఈ నెల 20న ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయింది. ఆమె ఎంతకు ఇంటికి రాక పోవడంతో భర్త యాదిరెడ్డి అత్తగారికి సమాచారం ఇచ్చాడు. భావమరిది అనిల్ రెడ్డి కూడా వచ్చి వెదికినా ఫలితం కనిపించలేదు. అనిల్ రెడ్డి తన సోదరి కనిపించకుండా పోయిందని మైలార్దేవుపల్లి పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న మైలార్దేవుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

